క్లుప్తంగా

వెల్లంకి హైస్కూల్‌కు కంప్యూటర్లు అందజేత



కంప్యూటర్‌తో టెక్‌విజన్ కంపెనీ ప్రతినిధులు

ఆనందపురం : మండలంలోని వెల్లంకి హైస్కూల్‌కు ఓ కంపెనీ యాజమాన్యం కంప్యూటర్లను శనివారం అందజేసింది. గంభీరంలో ఉన్న టెక్‌విజన్ ఐటీ కంపెనీ పాఠశాలలో అవసరాల కోసం మూడు కంప్యూటర్లను ఆంగ్ల ఉపాధ్యాయుడు ఇజ్రాయిల్ రోమర్‌కు కంపెనీ మేనేజర్ కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా బోధనలో భాగంగా కంప్యూటర్లను వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్ సంతోషి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘ప్రేరణ’ మూడో రౌండ్‌కు 30 మంది ఎంపిక



సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థులు

కొమ్మాది: జవహర్ నవోదయ విద్యాలయలో శనివారం జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవాలు–2024 ఉల్లాసంగా జరిగాయి. విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్‌ఎస్‌సీ కీర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో జిల్లాలోని 24 పాఠశాలల నుంచి 33 మంది బాలురు, 37 మంది బాలికలు హాజరయ్యారు. మొత్తం 3,733 మంది విద్యార్థులు ప్రేరణ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోగా.. వీరిని పరీక్షించి రెండో రౌండ్‌కు 70 మందిని ఎంపిక చేశారు. రెండో రౌండ్‌లో భాగంగా మూడు విభాగాల్లో(డ్రాయింగ్, ఎక్స్‌ప్లో రైటింగ్, పోయట్) నైపుణ్యాలను పరీక్షించారు. వీరిలో 3వ రౌండ్‌కు 30 మందిని ఎంపిక చేశారు. వారికి వ్యక్తిగత ఇంటర్వ్యూ నిర్వహించి.. భాషపై ఉన్న పరిజ్ఞానం, భారత దేశ సాంస్కృతిక సంప్రదాయాలు, వ్యక్తిత్వాన్ని పరిశీలించారు. 30 మంది విద్యార్థుల మార్కులను ప్రేరణ పోర్టల్ అప్‌లోడ్ చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా కేంద్రియ విద్యాలయం, డైట్, జిల్లా విద్యాశాఖ సిబ్బంది వ్యవహరించారు. ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

వైభవంగా అప్పన్న తిరువీధి



స్వామికి హారతి అందజేస్తున్న అర్చకుడు

సింహాచలం: సింహగిరిపై నిర్వహిస్తున్న వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం స్వామికి శేషవాహనంపై విశేషంగా తిరువీధి నిర్వహించారు. స్వామివారి కల్యాణ ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను శేషవాహనంపై అధిష్టంపజేసి సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో తిరువీధి వైభవంగా నిర్వహించారు. అర్చకులు శ్రావణ్, చక్రపాణి, రాజీవ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కల్యాణోత్సవాల్లో నేటి కార్యక్రమాలు

కల్యాణోత్సవాల్లో భాగంగా మూడోరోజు ఆదివారం ఉదయం 7.30గంటల నుంచి వైదిక సదస్యం, సాయంత్రం 3.30గంటల నుంచి పండిత సదస్యం, సాయంత్రం 6గంటలకు సర్వజన మహోరంజని వాహనంపై తిరువీధి నిర్వహించనున్నారు. కాగా స్వామివారి దర్శనాలు ఆదివారం ఉదయం 8 నుంచి ప్రారంభై రాత్రి 7గంటలతో ముగుస్తాయని అధికారులు తెలిపారు.సింహగిరిపై జరుగుతున్న వరాహ లక్ష్మీ నృసింహస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ రాజగోపురం పక్కన ఉన్న కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నిజాయితీ పాలనకు పట్టం కట్టండి

- సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకూ మేలు
- మహిళలకు ఇచ్చిన రుణమాఫీ హామీని చంద్రబాబు నెరవేర్చలేదు
- వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి



రేవిడిలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి



రేవిడి ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు

పద్మనాభం: ఎక్కడా అవినీతి జరగకుండా నిజాయితీగా పాలన సాగించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు అందరూ మద్దతుగా నిలవాలని వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి కోరారు. మండలంలోని రేవిడి, వెంకటాపురం, పాండ్రంగి పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ భీమునిపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి శనివారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీతికి, అవినీతికి మధ్య జరుగుతున్న యుద్ధంలో నీతిని గెలిపించాలని కోరారు. ఇంటి తలుపు తట్టి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని, ఆడపిల్లలు జన్మిస్తే వారి పేరున బ్యాంక్ ఖాతాలో రూ.లక్ష వేస్తానని ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చలేదన్నారు. గత ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్ రుణ మాఫీ చేశారన్నారు. మహిళల గౌరవం పెంచేందుకే సంక్షేమ పథకాలన్నీ వారి పేరున అమలు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేవన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలో ఆంధ్రప్రదేశ్ నంబర్ – 1 రాష్ట్రంగా ఖ్యాతి గడించిందన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పోవాలంటే విశాఖపట్నం పరిపాలన రాజధాని కావాలన్నారు. సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితేనే విశాఖపట్నం పరిపాలన రాజధాని అవుతుందన్నారు. అప్పుడు భీమునిపట్నంలో 150 ప్రభుత్వ విభాగాలు ఏర్పాటు చేస్తారని, భారీ పరిశ్రమలు వస్తాయని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఉన్నత చదువులు, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లక్కరలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలూ సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు.

పేదల వైద్యానికి భరోసా

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేసిన ఫీజురీయింబర్స్‌మెంట్ వల్ల ఎందరో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివారన్నారు. పేద ప్రజల వైద్యానికి భరోసా ఇచ్చేందుకు ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇళ్ల పట్టాలిచ్చినట్టు తెలిపారు. వెంకటాపురం పంచాయతీలో రూ.11 లక్షల నిధులు ఉన్నప్పటికీ స్థానిక సర్పంచ్ అభివృద్ధి పనులకు సహకరించలేదని ఆరోపించారు. ఫోన్ చేస్తే సమస్య పరిష్కరించే బొత్స ఝాన్సీలక్ష్మిని విశాఖపట్నం ఎంపీగా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తనను భీమునిపట్నం ఎమ్మెల్యేగా ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ మూడు గ్రామాల్లో చిడతలు, తీన్‌మార్, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, వైఎస్సార్ సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, విజయనగరం డీసీఎంఎస్ చైర్మన్ అవనాపు భావన, జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, రేవిడి ఎంపీటీసీ సభ్యుడు సీర సూరప్పడు, పాండ్రంగి సర్పంచ్ పల్లి ఝాన్సీ, వైఎస్సార్ సీపీ నాయకులు కోన రమణ, మరగడ అప్పారావు, మజ్జి శంకర్, అముజూరి అప్పారావు, పల్లి మహేష్, కొత్తపల్లి సత్యనారాయణ, ఈర్ల ఈశ్వరరావు, మామిడి శివరామకృష్ణ, బేపల గురునాయుడు, తోనంగి అప్పలనాయుడు, తాలాడ పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయమంటే ‘గంటా’కు వ్యాపారమే

గతంలో ఐదేళ్ల టీడీపీ పాలనలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన గంటా శ్రీనివాసరావును ప్రజలు ఎప్పుడూ చూడలేదని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గంటా శ్రీనివాసరావుకు రాజకీయం అంటే ఒక వ్యాపారమని ఆరోపించారు. గంటా నెల రోజుల ముందు ఎన్నికల కోసం భీమిలి వచ్చి... తర్వాత ఐదేళ్లు ప్రజలకు కనిపించరన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పోటీ చేస్తే ఓట్లు పడవని భీమిలికి మకాం మార్చారని ఎద్దేవా చేశారు. భీమునిపట్నంలో గంటా శ్రీనివాసరావు చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. చంద్రాబాబు, టీడీపీ నాయకుల మాయ మాటలు ఎవరూ నమ్మొద్దని కోరారు. చంద్రబాబుకు అధికారమిస్తే జన్మభూమి కమిటీల పేరుతో టీడీపీ నాయకులు అవినీతికి పాల్పడతారన్నారు. అమరావతిని రాజధానిని చేస్తారన్నారు. చంద్రబాబుకు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తొస్తారన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలంటున్న బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి

24న ముత్తంశెట్టి నామినేషన్‌కు తరలిరండి



బ్యాంకు కాలనీ సమావేశంలో మాట్లాడుతున్న శిల్లా కరుణాకర రెడ్డి

తగరపువలస: వైఎస్సార్‌సీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ నెల 24న ముత్తంశెట్టి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేయనున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని జీవీఎంసీ రెండో వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి కోరారు. శనివారం సాయంత్రం బ్యాంకు కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో గత ఐదేళ్లలో భీమిలి ప్రజలకు రూ.2500 కోట్ల విలువ చేసే సంక్షేమ పథకాలు అందజేసి, మరో రూ.2 వేల కోట్లకు పైగా నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. భూకబ్జాల ప్రతినిధి, అవినీతికి మరోరూపమైన గంటాను, అతని తొత్తులను భీమిలి నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ చేట్ల ఎల్లయ్యరెడ్డి, శీరపు నరసింహారావు, నమ్మి మాధవ, చిల్ల సూర్యనారాయణరెడ్డి, బొండా కిరణ్, చేట్ల శ్రీనివాసరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, ఊడికల శ్రీరామమూర్తి, జీరు భరత్‌రెడ్డి, గేదెల సన్యాసిరావు, పీతల రాజారావు, చిల్ల ప్రమీల, జీరు పద్మ, చేట్ల అప్పలసూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ రేపు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడ పరిధి గొల్లలపాలెంలో సోమవారం శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 7.30 నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, విగ్రహ ప్రతిష్ఠ అనంతరం మహా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపించండి

ఇంటింటికీ ప్రచారంలో పార్టీ శ్రేణులు



సంతపేట రెడ్డివీధిలో ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు



రేవళ్లపాలెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రావణ్‌కుమార్, తదితరులు

తగరపువలస : గత ఐదేళ్లలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతినిధులనే గెలిపించాలని జీవీఎంసీ రెండో వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. పార్టీ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్ ఆధ్వర్యంలో సంతపేట రెడ్డివీధి, గొల్లవీధి, కుమ్మరవీధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందరికీ ప్రయోజనం జరిగితేనే సీఎం వైఎస్ జగన్ చెప్పినట్లు ఓటు వేయాలని కోరారు. టీడీపీకి వేసే ఓటు మురుగు పోయే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ శీరపు అప్పలరెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు బింగి హరికిరణ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కేజీ రెడ్డి, చేట్ల ఎల్లయ్యరెడ్డి, ఉప్పాడ నాని, మునకాల ఆదినారాయణరెడ్డి, చిప్పాడ కనకరాజు, శీరపు శ్రీరాములు, కొసన శ్రీనివాసరెడ్డి, మద్ది మహాలక్ష్మి, దుర్రి రామయ్యమ్మ, ఇంజే వరలక్ష్మి, కొయ్య వెంకటలక్ష్మి, నమ్మి సింహాచలం, బోర రామారావు, డెక్కత శ్రీనివాసరెడ్డి, రౌతు రాము, ఎరుసు అప్పారావు, చేట్ల త్రినాథ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే గ్రామీణాభివృద్ధి

ఆనందపురం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామీణాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఆనందపురం మండల అధ్యక్షుడు బంక సత్యం అన్నారు. మండలంలోని గంభీరం పంచాయతీ బోయిపాలెంలో శనివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ వల్ల అన్ని సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు ఇంటి వద్దే అందుతున్నాయని వివరించారు. వలంటీర్ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రతిపక్షాలకు అధికారం కట్టబెడితే వలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తారని చెప్పారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావుని, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించుకుంటే సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనులు జరుగుతాయని వివరించి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, మండల యూత్ ప్రెసిడెంట్ చందక అప్పలస్వామి, నాయకులు కోరాడ ముసిలినాయుడు, బొట్టా రామకృష్ణ, బోయి వెంకట రమణ, ఉప్పాడ సూరిబాబు, ఇలిపిల్లి నరిసింగరావు, గుడ్ల రమణ, తెడ్లాపు గోవింద్, మామిడి కిరణ్, సత్యవేణి, ఉప్పాడ రామిరెడ్డి, ఉప్పాడ అప్పలరెడ్డి, దొడ్డి పద్మ పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలోనే ఇంటి వద్దకు పథకాలు

మధురవాడ: ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం జీవీఎంసీ 6, 7 వార్డుల్లో నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై నిత్యం విషం చిమ్మి, వాటిని ఆపేసేందుకు అనేక కుయుక్తులు పన్నిన ప్రతిపక్ష పార్టీల నాయకులకు ఓటు అడిగే హక్కులేదన్నారు. ప్రజా పాలన కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని, అందుకోసం ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. జీవీఎంసీ 6వ వార్డు రేవళ్లపాలెం రోడ్డులోని భాస్కర్‌నగర్ లే అవుట్, సాయిగణేష్ కాలనీ, పీఎం పాలెం పోలీస్ స్టేషన్, మధురవాడ పోస్టాఫీస్ పరిసర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఐ.శ్రావణ్‌కుమార్, గాదే రోశిరెడ్డి, బొట్ట అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో సియాద్రి కనకరాజు, పిళ్ల.రమణ, వాండ్రాసి సూరిఅప్పారావు, బెవర బాపూజీ, పోతిన ప్రసాద్, పోతిన ఎల్లాజీ, నాగోతి లక్ష్మణరావు, వరలక్ష్మి, అనూష, వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.

- జీవీఎంసీ 7వ వార్డు మధురవాడ టైలర్స్ కాలనీ, శ్యామ్‌నగర్, బాపూజీనగర్ పరిసర ప్రాంతాల్లో ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, బంగారు ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో పిళ్లా కృష్ణమమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, కుడితి రామారావు, వట్టికుల నాగమ్మ, నెంబర్ రమణమ్మ, తమ్మినేని వరలక్ష్మి, బెల్లాపు పాపారావు, పసుపులేటి గోపి, డాక్టర్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం

కొమ్మాది: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ జీవీఎంసీ 5వ వార్డు సాయిరాం కాలనీలో మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో శనివారం ప్రచారం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలై, అభివృద్ధి జరగాలంటే సీఎం జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. అందుకోసం వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పోతిన సురేష్, హర్డాడ మరియమ్మ, శ్యామల రావు, పాత్రుడు, జోజిబాబు, వైఎస్ మూర్తి, జి.రాజు, వీర్రాజు, వెంకట్రావు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జీవీఎంసీ 4వ వార్డులో ఉల్లాసంగా, ఉత్సాహంగా వాడవాడలా ప్రచారం కొనసాగింది. శనివారం నిడిగట్టు, నేరెళ్లవలస, ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు పాల రమణారెడ్డి, బోర రామకృష్ణ, జగన్నాథ అప్పారావు పాల్గొన్నారు.



బోయిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



సాయిరాం కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు



నిడిగట్టులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కొండబాబు, నాయకులు



7వ వార్డు టైలర్స్ కాలనీలో మహిళకు కరపత్రం అందజేస్తున్న పోతిన శ్రీనివాసరావు, తదితరులు

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



వస్తువులు ప్రదర్శిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు, తదితరులు

తగరపువలస: చిట్టివలస అగ్నిమాపక కేంద్రంలో శనివారం జాతీయ అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక శాఖాధికారి జి.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తగరపువలస ఎంఎఫ్‌సీ యజమాని ఆదిమూలం నాగరాజు, డీపీస్ భద్రతాధికారి చంద్రశేఖర్, సీఎస్‌ఆర్ అధికారి డి.సురేష్‌కుమార్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ వారోత్సవాల ఆవశ్యకతను వివరించారు. వారం రోజులపాటు మూడు మండలాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను వివరించి ప్రజలు తమతో సహకరించిన విధానం తెలియజేశారు. రోజూ సగటున నాలుగు అగ్నిప్రమాదాలు జరుగుతున్నా తమ సిబ్బంది చురుగ్గా విధులు నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. కేవలం ఈ వారం రోజులే కాకుండా తాము ఎప్పుడూ ఎక్కడ ప్రమాదాలు జరిగినా ఎదుర్కోవడానికి 24 గంటలూ సిద్ధంగా ఉంటున్నామన్నారు. అగ్నిమాపక కేంద్రం, వాహనం, తదితర అభివృద్ధికి డీపీస్‌తోపాటు ఎంఎఫ్‌సీ యాజమాన్యం తమకు అండగా నిలుస్తుందని కొనియాడారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు.

8 మంది వలంటీర్లు రాజీనామా



ఎంపీడీవో శైలజకు రాజీనామా పత్రాలు సమర్పిస్తున్న వలంటీర్లు

పద్మనాభం : మండలంలోని గంధవరం సచివాలయ వలంటీర్లు ఎనిమిది మంది శనివారం రాజీనామా చేశారు. వీరు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో బి.శైలజకు అందజేశారు. ఇంత వరకు 337 మంది వలంటీర్లుకు 128 మంది రాజీనామా చేశారు.

భీమిలిలో నాదే గెలుపు



మోదీ స్ట్రీట్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- ఫేక్ న్యూస్ క్రియేట్ చేసిన వారిపై చట్టపరంగా చర్యలు
- పంచగ్రామాల్లో ఇళ్ల మరమ్మతులకు అనుమతిచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- సింహగిరిపై గిరిజన గ్రామంతోపాటు మోదీ స్ట్రీట్‌లో ఎన్నికల ప్రచారం

సింహాచలం: చంద్రబాబు, గంటా శ్రీనివాసరావు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా భీమిలిలో మళ్లీ గెలుపు నాదే అని వైఎస్సార్‌సీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు ఓ నియోజకవర్గం మార్చే గంటా గ్యాంగ్ ఈ సారి తప్పుడు ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. అనకాపల్లి వెళ్తున్నట్టు ఫేక్ న్యూస్ క్రియేట్ చేస్తున్నారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటానన్నారు. భీమిలి నియోజకర్గం పరిధి సింహగిరి కొండపై ఉన్న గిరిజన గ్రామంతో పాటు 98వవార్డు మోదీ వీధిలో శనివారం ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 24న భీమిలిలో నామినేషన్ వేయడం జరుగుతుందని తెలిపారు.

అర్హులందరికీ పథకాలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లలో ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పని చేశారన్నారు. అవినీతికి తావులేకుండా, వర్గాలు, పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే విశాఖ రాజధాని కావడంతో పాటు హైదరాబాద్, బెంగళూరుకు మించి విశాఖ అభివృద్ధి చెందుతుందన్నారు.

పంచగ్రామాల బాధితులకు అండగా ఉన్నాం

సింహాచలం దేవస్థానంతో ముడిపడి ఉన్న పంచగ్రామాల్లో ఇళ్ల మరమ్మతులు చేసుకునేందుకు అధికారికంగా అనుమతి ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే చెందుతుందన్నారు. భూసమస్య పూర్తిగా పరిష్కరించేందుకు కూడా జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. సింహాచలం దేవస్థానంకి ప్రత్యామ్నాయంగా ఆనందపురంలో ఉన్న రూ.1900 కోట్లు విలువైన భూమి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోదీ స్ట్రీట్ అధ్యక్షుడు భూపతిరాజు సూరపురాజు, కార్యదర్శి ఆర్.శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రవీంద్ర, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎస్.మోహన్‌రావు, కె.కనకరాజు, శ్రీ వరాహ లక్ష్మీనృసింహ వీధి నాయకులు అక్రమంతి వరహాలు, పి.అప్పారావు, 98వవార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, ఇన్‌చార్జి ఎర్ర వరహా నరసింహం, 93వవార్డు ఇన్‌చార్జి దాసరి అన్నపూర్ణ, అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.



సింహగిరిపై గిరిజన గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- వలంటీర్లను సేవలను నిలిపివేయడంపై పలువురు మండి పడ్డారు. వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు అండ్ కో కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని చందనపురి కాలనీకి చెందిన దివ్యాంగురాలు ఎస్.సూర్యకుమారి ఆవేదన వ్యక్తం చేశారు.